
చెరువులో చేపపిల్లలు వదులుతున్న తిప్పన విజయసింహారెడ్డి

## వృత్తిదారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

● ఆగ్రోస్ చైర్మన్ విజయసింహారెడ్డి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 3 : కుల వృత్తులు చేసుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడు తుందని ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. మంగళవారం రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ నూకల సరళాహన్మంతరెడ్డితో కలిసి మండలంలోని రుద్రారం గ్రామం రుద్రప్ప చెరువులో వంద శాతం సబ్సిడీపై ప్రభుత్వం అందించిన 1.57 లక్షల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆవుల రజితాదేవేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు గడగోజు ఏడుకొండలు, ఎఫ్‌డీఓ సాల్మన్ రాజు, పంచాయతీ కార్యదర్శి సైదులు, మత్స్య సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ


సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దామరచర్ల, అక్టోబర్ 3: సీఎం సహాయనిధి నుంచి మండలంలోని కొత్తపేట తండాకు చెందిన ధనావత్ నిఖిల్‌కు రూ.25 వేలు, ధనావత్ చిట్టిబాబుకు రూ. 30 వేలు మంజూరు కాగా మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ధనావత్ ప్రకాశ్ నాయక్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నాగూనాయక్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సూదానాయక్, వార్డు సభ్యుడు శంకర్ నాయకులు పాల్గొన్నారు.

## లఖీంపూర్ ఘటనలో బాధ్యులను శిక్షించాలి

మిర్యాలగూడటౌన్,అక్టోబర్3: రెండేండ్ల క్రితం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లఖీంపూర్‌లఖీంపూర్‌లో రైతులపై వాహనం నడిపి వారి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని సంయుక్త కిసాన్‌మోర్చా, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల బాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ ఈ ఘటనకు కారణమైన కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వామపక్షాల నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


# మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు


మిర్యాలగూడ : షాదీముబారక్ చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, అక్టోబర్ 3: రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 424 మందికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంగళవారం పట్టణంలోని ఏఆర్‌సీ గార్డెన్‌లో ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల పెండ్లి ఆ కుటుంబానికి భారం కాకూడదనే సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. దాంతో పాటు మహిళల కోసం కేసీఆర్ కిట్, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం, బతుకమ్మ పండుగకు చీరెల పంపిణీ, ఆరోగ్య మహిళ ద్వారా వైద్య సేవలు, సబ్సిడీ రుణాలు వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో మహిళలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలిచి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరం బుచ్చయ్య, వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పాపారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, పీఏసీఎస్ చైర్మన్ రాములుగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, బాబయ్య, కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, జడ్పీటీసీలు సేవ్యానాయక్, లలితాహతీరాంనాయక్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపిస్తాయి : ఎమ్మెల్యే

వేములపల్లి, అక్టోబర్ 3: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపిస్తాయని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో రూ.6కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నియోజకవర్గానికి సంవత్సరానికి రూ.100కోట్లను ప్రజాసంక్షేమానికి కేటాయిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో ప్రజల కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్ అందించడం వల్లే ఈ సంవత్సరం వర్షాలు సరిగా కురువక పోయినా పుష్కలంగా ఉన్న భూగర్భ జలాలను వినియోగించుకొని పంటలు పండిస్తున్నారని పేర్కొన్నారు. కరువు పరిస్థితిని ఎదుర్కొనేందుకు ముందస్తు ఆలోచనలో సీఎం కేసీఆర్ గోదావరి నుంచి కృష్ణా బేసిన్‌కు నీటిని మళ్లించి కృష్ణా పరివాహక రైతులను ఆదుకునేందుకు రూ.2వేల కోట్లతో ప్రాజెక్టులను నిర్మిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, రైతు సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, బీఆర్ఎస్ వేములపల్లి, మాడ్గులపల్లి అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, తాసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, ఎంపీడీఓ సంగీత, సర్పంచులు చిర్ర మల్లయ్యయాదవ్, మజ్జిగపు పద్మ, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, అంకెపాక రాజు, పీఏసీఎస్ చైర్మన్లు స్పందర్‌రెడ్డి, శేఖర్, జెర్రిపోతుల రాములుగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్టా మల్లేశ్‌గౌడ్, నాయకులు ఉగ్గె మునీశ్వర్, గౌరు శ్రీను, నక్క వెంకటయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.


వేములపల్లి : మొల్కపట్నంలో బీఆర్ఎస్ కార్యకర్తల ర్యాలీ


త్రిపురారం: కార్యదర్శులకు బతుకమ్మచీరెలు అందిస్తున్న ఎంపీపీ పాండమ్మ

## ఆడబిడ్డలకు సర్కారు కానుక బతుకమ్మ చీరె

● ఎంపీపీ సరళాహన్మంతరెడ్డి

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 3 : రాష్ట్రంలోని ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ కానుకగా రాష్ట్ర ప్రభుత్వం చీరెలు పంపిణీ చేస్తున్నదని ఎంపీపీ నూకల సరళాహన్మంతరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన బతుకమ్మ చీరెలను మంగళవారం వివిధ గ్రామపంచాయతీల కార్యదర్శులకు పంపిణీ చేశారు. ఆడబిడ్డలందరికీ చీరెలు అందేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఎంపీఓ వీరారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

### గ్రామ పంచాయతీలకు బతుకమ్మ చీరెల పంపిణీ

త్రిపురారం, అక్టోబర్ 3: బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చీరెలు మండల కేంద్రానికి చేరాయి. మంగళవారం ఎంపీపీ అనుముల పాండమ్మశ్రీనివాస్‌రెడ్డి బతుకమ్మ చీరెలను ఆయా గ్రామాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుధవారం నుంచి అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది మహిళలకు బతుకమ్మ చీరెలు అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం అశోక్, ఎంపీఓ భిక్షం రాజు, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 5న జప్తు చేసిన వాహనాల వేలం

మిర్యాలగూడ, అక్టోబర్ 3: మిర్యాలగూడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో జప్తు చేసిన ఐదు ద్విచక్ర వాహనాలకు ఈ నెల 5న పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ మహేశ్వర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఉదయం 11 గంటలకు జరిగే వేలంలో పాల్గొనాలని సూచించారు.

## టిప్పర్ కింద పడి వ్యక్తి మృతి

అడవిదేవులపల్లి, అక్టోబర్ 3: టిప్పర్ కింద పడి వ్యక్తి మృతిచెందిన ఘటన అడవిదేవులపల్లి శివారులో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన గంజెనబోయిన శ్రీను(50) క్వారీ పని ముగించుకొని అడవిదేవులపల్లికి బైక్‌పై భార్య కోటేశ్వరితో బయల్దేరాడు. చిట్యాలవైపు వెళ్తున్న మట్టి టిప్పర్ ఢీకొనడంతో దాని కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. భార్యకు గాయాలయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హరిబాబు తెలిపారు.

## కానిస్టేబుల్ మృతికి పలువురి సంతాపం

నేరేడుచర్ల /నందికొండ, అక్టోబర్ 3 : నాగార్జునసాగర్ డ్యాం వద్ద విధులు నిర్వహిస్తున్న స్పెషల్ బెటాలియన్ కానిస్టేబుల్ కొమ్మరాజుల నాగరాజు గుండెపోటుతో మృతి చెందగా మంగళవారం ఆయన భౌతికకాయాన్ని స్వగ్రామం నేరేడుచర్లకు తీసుకొచ్చారు. ఆయన భౌతికకాయాన్ని నేరేడుచర్ల ఎస్ఐ పరమేశ్, సాగర్ డ్యాం ఎస్‌పీఎఫ్ ఆర్ఐ భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మాడ్గులపల్లి, అక్టోబర్ 3: రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. పేదల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.